


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 | 5 పేజీలు




## సమస్యలు పరిష్కరిస్తారన్న నమ్మకం ఉంటేనే
# కాంగ్రెస్‌కు ఓటెయ్యండి

- కేటీఆర్, హరీష్ రావు జైలుకు వెళ్లకుండా బండి సంజయ్, కిషన్ రెడ్డి కాపాడుతున్నారు
- రాష్ట్రంలో ఉప ఎన్నికలు ఎలా వస్తాయి
- ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సమస్యలు పరిష్కరిస్తారన్న నమ్మకం ఉంటేనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన టిఆర్ఎస్ బిజెపిలపై విమర్శల వర్షం కురిపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా డిపాజిట్ కోల్పోయిందని, ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకక పోటికి దూరమైందన్నారు. బిజెపితో చీకటి ఒప్పందం కారణంగానే టిఆర్ఎస్ పార్టీ పోటికి దూరమైందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గత పది ఏళ్ల కాలంలో కేవలం 56,000 ఉద్యోగాలు భర్తీ చేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది మాసాలలోనే 56 వేల ఉద్యోగాలు భర్తీ (మిగతా 2లో)

## సమస్యలపై గలమెత్తె వారినే ఎన్నుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది
- తెలంగాణలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వం
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

**సూర్య,లింగంపేట్**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకనే ఎన్ను కోవాలని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ప్రస్తుత ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆమె ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తరపున శాసనమండలిలో ప్రశ్నించ డానికి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కుమారయ్యా లను భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రు లను,ఉపాధ్యాయులను కోరారు.రానున్న రోజుల్లో బిజెపి పార్టీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని జోష్యం చెప్పారు.టీచర్స్, విద్యార్థులోకం బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని దీమ వ్యక్తం చేశారు.బిజెపి ఎమ్మెల్సీ,ఉపాధ్యాయ స్థానాలను కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మోసపూరిత హామీలతో అధికారులకు వచ్చిందని వారి మోసాలను ఉద్యోగస్తులు విద్యావంతులు మర్చిపోలేదని అన్నారు.బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేస్తారని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిన్న రాజులు,మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్,మాజీ జిల్లా (మిగతా 2లో)



## పదవ తరగతి పరీక్షల్లో
# 100% ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**

రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, సంక్షేమ స్కూల్స్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లతో నిర్వహించిన విద్యాశాఖ రివ్యూ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ,



పక్కా ప్రణాళికలతో పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత కు కృషిచేసి జిల్లాను అగ్రభాగం లో నిలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. తరచూ (మిగతా 2లో)

## ఓటు హక్కు వినియోగించుకునేలా
# వెసులుబాటు కల్పించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ నెల 27న నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు (మిగతా 2లో)



# రేవంత్ సిద్దుల గుట్ట సాక్షిగా ఇచ్చిన హామీలు ఏమైనాయి..?

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా చంద్రశేఖర్ కాలనీలోని రీజినల్ లైబ్రరీలో లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాదు జిల్లాకు ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. జాబ్ క్యాలండర్ ద్వారా ప్రభుత్వం ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాలలో నిజామాబాదు యువతకు ఎన్ని ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించారో సమాధానం చెప్పాలన్నారు, నిరుద్యోగులకు ఎంత మందికి 4వేల భృతి ఇచ్చారో, ఎంత మంది నిజామాబాదు ఆడపడుచులకు 2500 ఇచ్చారో, ఎంత మంది 18 సం" నిండిన ఆడబిడ్డలకు ఎలక్ట్రికల్ స్కూటీలు ఎన్ని ఇచ్చారో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. లి 6 వేల కోట్ల ఫీ రియంబర్స్మెంట్ బకాయి కారణంగా %ఎ, ర్,ఎ% పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అయ్యే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించించదని మండిప డ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో హిందూ దేవుళ్ళపైన ప్రమాణాలు చేసి ఇచ్చిన హామీలను ఏ గంగలో కలిపారని ప్రశ్నించారు, సిద్దుల గుట్ట మీద ఒట్టు పెట్టి ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చకుండా ఏ మొఖం పెట్టుకొని నిజామాబాదుకు ఓటు అడగటానికి వచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రసాధనకు అమరులైన ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఎన్ని అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉపాధి అవకాశాలు కల్పించారో, ఎంత మంది నిజామాబాదు జర్నలిస్ట్ సోదరులకు ఇందిరమ్మ ఇండ్లు, వారి సంక్షేమనికి ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల తరుపున మండలిలో ప్రశ్నించే గొంతు వినపడాలంటే బిజెపి బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, బీజేపీ నాయకులు వినోద్,మాస్టర్ శంకర్,గంగాధర్, మఠం పవన్, ఆనంద్,సాయి ప్రవీణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఈ నెల 27న నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న (గురువారం) ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఇతర అన్ని సంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు తమ సంస్థలలో పని చేసే పట్టభద్రుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న వారు నిర్ణీత సమయంలోపు ఓటు వేసేందుకు వీలుగా వారికి విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతించడం, షిఫ్ట్ల సర్దుబాటు, తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ ఆయా యాజమాన్యాలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తూ పట్ట భద్రులు, ఉపాధ్యాయుల కరీంనగర్ నియోజక వర్గానికి చెందిన ఉద్యోగులు ఓటుహక్కు కలిగియున్న వారు వారి ఓటును వినియోగించుకొనుటకు ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించడం జరిగిందని, ఆయా కార్యాలయాల అధికారులు అట్టి సెలవును మంజూరు చేయవలసిందనీ తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ కోసం - కలెక్టరెట్ లో ప్రత్యేక సెంటర్. జిల్లా కలెక్టర్.

**సూర్య మోపాల్**



పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకునేందుకు కలెక్టరేట్ లో ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్. 21,లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశమన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినయోగించుకోవాలని కోరారు. మంగళవారం 25, వ రోజు - ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పుల పంపిణీ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పులు పట్టభద్రులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు.సోమవారం కోఆర్డినేటర్ కమిటీ సభ్యుడు సంగన్నగారి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టుభద్రుల ఇంటింటికి వెళ్లి స్లిప్పులు పంపిణీ చేస్తూ ఎమ్మెల్సీగా వుట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కలాలి అజయ్ గౌడ్,యూత్ అధ్యక్షుడు తలారి సాయిబాబా కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి యాదగిరి, దేవసోత్ భద్రు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన కొత్త డైట్ మెనూను అమలుపరచాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రభుత్వం ప్రకటించిన కొత్త డైట్ మెనూ అమలు పరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వసతి గృహాలు, రెసిడెన్షియల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన కొత్త డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అలాగే శుద్ధమైన త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. కూరగాయలు, పప్పు దినుసులు, బియ్యం నాణ్యత గల సరుకులు కాంట్రాక్టర్ నుండి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రుచికరమైన భోజనాన్ని వండిన వెంటనే రుచి చూసిన తరువాత పిల్లలకు పెట్టాలని తెలిపారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయడం జరుగుతుందని, హైజనిక్ భోజనం మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. వసతి గృహాల్లో అవసరమైన పనుల ప్రతిపాదనల మేరకు పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, బి.సి., మైనారిటీ సంక్షేమ అధికారులు రజిత, స్రవంతి, దయానంద్, ఫుడ్ సేఫ్టీ అధికారిని శిరీష్, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకపోవడమే ప్రజలకు మోసం చేయడమే కాంగ్రెస్కు వెన్నతో పెట్టిన విద్య

## - బిజెపి ఎంపీ డీకే అరుణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



హామీలు అమలు చేయడంలో ప్రజలను మోసం చేసి ఓట్లు రాబట్టుకుని ప్రయత్నం చేస్తుందని ప్రజలు తగిన గుణపాఠం నేర్పాలని చెప్పడం కాంగ్రెస్కు వెన్నతో పెట్టిన విద్య అనీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ జిల్లా కార్యాలయంలో హామీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు గడచిన అసెంబ్లీ ఎన్నికల ముందు ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందన్నారు హామీలను నెరవేర్చకుండా ఇక్కడ ప్రశ్నిస్తారు ఉండని భయంతో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని పెట్టలేదని ఆమె దేవా చేశారు. బిజెపిని గెలిపించేందుకు వీఆర్ఎస్ అభ్యర్థిని కాంగ్రెస్ అంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని వారు తెలుపాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్నరాజులు మాజీ ఎంపీ బిబి పటేల్ రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కుంట లక్ష్మారెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి మోటూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిరామేశ్వరస్వామికి వెండి నాగపడుగ వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయానికి మండల కేంద్రానికి చెందిన గజవాడ శ్రీనివాస్- స్వప్న దంపతులు సోమవారం లక్ష రెండు వేల రూపాయల విలువ చేసే వెండి నాగపడుగను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ దాతలు బహుకరించిన నాగపడుగకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి అలంకరించారు. అనంతరం శ్రీనివాస్ దంపతులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి పద్మ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు

# నేటి నుండి తిప్పాపూర్ మల్లికార్జున స్వామి ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో వెలసిన మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాలు నేటి మంగళవారం నుండి గురువారం వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘ సభ్యులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ మూడు రోజులపాటు కొనసాగే ఉత్సవాలలో స్వామివారికి గంపల సమర్పణ, కళ్యాణ మహోత్సవం, అగ్నిగుండాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు నీటి వసతి తో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మల్లికార్జున స్వామి ఉత్సవాలను భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు


**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. వారోత్సవాలను పురస్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యత కింద జిల్లాలో చేపట్టే కార్యక్రమాల గురించి అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలాన్నారు. ప్రధానంగా పొదుపు పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయాలని, అవగాహన ర్యాలీలు, వినియోగదారులతో ఆర్థిక అక్షరాస్యత సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నాబార్డు డీడీఎం ప్రవీణ్, మెప్మా పీ.డీ రాజేందర్, అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా భూమిని సర్వే చేసిన అధికారులు

**సూర్య మాక్లూర్**



మండలంలోని మానిక్ బండారు గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని సోమవారం అధికారులు సర్వే చేశారు.ఈ సందర్భంగా సంబంధిత సర్వేయర్ కిషన్ నాయక్ మాట్లాడుతూ కబ్జా భూమిపై సర్వే నిర్వహించి ఉన్నత అధికారులకు సమాచారం అందిస్తానని తెలిపారు.దీనిపై ఉన్నత అధికారుల సూచనాల ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ రాయ్ సింగ్,మాజీ ఎంపీటీసీ నర్సగౌడ్,టౌన్ ప్లానింగ్ అధికారి అనూప,ఇరిగేషన్ అధికారి దివ్య భారతి,స్థానిక నాయకులు ప్రభు, అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పరుమల్ల గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు.ఆయన సోమవారం పరుమల్ల గ్రామాన్ని సందర్శించి పాఠశాలలు,నర్సరీలను, గేదెల షెడ్డును పరిశీలించారు .నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను దక్కించా లని నిర్వాహకులకు సూచిం చారు.గ్రామంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు.ఉపాధి కూలీలు ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం అయ్యాపల్లి, అయ్యపల్లి తండ పంచాయతీ భవనాలను సందర్శించి పలు రికార్డులు తనిఖీ చేశారు.వీరి వెంట ఈసీ ముత్యాల పెద్దరాజు, పంచాయతీ కార్యదర్శి,శ్వేత పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు

**- అబద్దాల బీజేపీని ఓడించండి - సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అనుభవజ్ఞుడు,విద్యావేత్త ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కామారెడ్డి జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం రోజున స్థానిక పాత్రికేయుల భవన్ లో సిపిఎం ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, ప్రస్తుత 4 జిల్లాల సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాలలో నలుగురు బిజెపి ఎంపీలు ఉండి కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారని, తెలంగాణ విభజన హామీలను ఏ ఒక్కటి బిజెపి నెరవేర్చలేదని, కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ఉండి కూడా సైనిక్ పాఠశాల గాని, కొత్తగా నవోదయ పాఠశాలలు గాని తీసుకు రాలేదని, నిజామాబాదుకు పసుపు బోర్డు ప్రకటించినప్పటికీ కేంద్ర బడ్జెట్లో ఒక్కరూపాయి నిధులు కూడా కేటాయించలేదని, కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీలలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బిజెపి కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. బీజేపీ కేంద్రంలో అధికారన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యాపారవేత్త, అనుభవ రహితుడు అంజిరెడ్డికి టిక్కెట్ ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని చూస్తున్నారని, ప్రజలు గమనించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సిపిఎం రాజకీయ విధానం మేరకు బిజెపిని ఓడించగలిగే శక్తి, విద్య, సామాజిక సేవ అనుభవం ఉన్న వ్యక్తి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి నే అని 13 జిల్లాల కార్యదర్శిల అభిప్రాయం ,సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థి అయిన వూట్కూరి నరేందర్ రెడ్డి కి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూన్నమని నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, మేధావులను, గ్రాడ్యుయేట్లను, కలిసి విస్తృత ప్రచారం చేసి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కామారెడ్డి జిల్ల నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు ముదా%శీ% అరుణ్ పాల్గొన్నారు.

## బాధితురాలికి నిత్యవసర సరుకుల పంపిణీ..

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి నివాసపు పూరి గుడిసె దగ్ధమై భారీ ఆస్తి నష్టం జరిగిన సంబంధిత బాధితురాలు పుల్ల మణెమ్మకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి 25 కిలోల బియ్యం,బట్టలను అందజేయగా,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయ గౌడ్ నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె రాజు, మన్నే యాదగిరి, మొన్నే విజయ్, గుమస్తా రమేష్, పెంటయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రచారం చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి.పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ఓటు వేసి గెలిపించాలని ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ పద్మ శ్రీకాంత్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని వివిధ వార్డులలో పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నీలకంఠ, నాయకులు విద్యాసాగర్ , సుజిత్ ,తదితరులు పాల్గొన్నారు

## అధునాతన వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు

**- విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను అందుబాటులోకి తేవడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా వెల్లడించారు. సోమవారం ఆమె రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.రామకృష్ణారావు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలు, వసతుల కల్పన కోసం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే మంజూరీలు తెలుపబడిన ఆయా నియోజకవర్గాలలో సాధ్యమైనంత త్వరగా వీటి నిర్మాణాలు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటును అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, పనుల నాణ్యత, అధునాతన వసతి సదుపాయాల కల్పనలో ఎంతమాత్రం రాజీ పడకూడదని సూచించారు. ఆయా నిర్మాణ దశలకు అనుగుణంగా, పక్కాగా పరిశీలన చేసిన మీదట నిధులు చెల్లించాలని అన్నారు. అందరికి ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను అధునాతన సదుపాయాలతో అలరారేలా నిర్మాణాలు జరిపించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, ఇప్పటికే జిల్లాలోని బోధన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్ నియోజకవర్గాలలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలకు మంజూరీలు లభించాయని, తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్కు గట్టి గుణపాఠం చెప్పండి

**- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.**

**- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ.**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టు గుణపాఠం చెప్పండి , కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ,సీ ఎం రేవంత్ రెడ్డి ది అనుభవం లేని పాలన అని బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల , బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి తరుపున ఆమె సోమవారం ఎల్లారెడ్డి బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న 5 డి ఎ లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, కెసిఆర్ పాలనలో తెలంగాణ ను అప్పుల కుప్పగ తయారు చేశారని బి ఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని పట్టబద్రులు ఓటు హక్కు తో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే విధానంపై పలు సూచనలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బిబీ పాటిల్, నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింలు, పట్టణ అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శి నరేష్, యస్ యన్ రెడ్డి. పేలాల రాములు, కుసులకంటి సతీష్, మర్రి బాల కిషన్ , బత్తిని దేవేందర్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు,

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జోరందుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**సూర్య ఎల్లారెడ్డి**



ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల ఇళ్లలో తిరుగుతూ. పట్టభద్రులతో మాట్లా డుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి .అభివృద్ధి వారధి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి కి బ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 2 పై మొదటి (1) ప్రాధాన్యత ఓటు ను వూట్కూరి నరేందర్ రెడ్డి కి భారీ మెజారిటీతో గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ఎమ్మెల్యే మదనన్న మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తారన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్ తదితరులున్నారు.

## బిజెపి అభ్యర్థుల గెలుపు తథ్యం

**- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**




బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి కొమరయ్యల గెలుపు తథ్యమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. స్థానిక వరలక్ష్మి గార్డెన్లో ఉపాధ్యాయ లతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏలు,పిఆర్సి, స్పౌజ్ బదిలీలు వంటి వి జరగాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించి తీరాలన్నారు .ప్రధాని మోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రపంచం లోని భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు.ఇదే వారి పాలనకు నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు తపస్ జిల్లా అధ్యక్షులు పులగం రాఘవరెడ్డి,ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల చూపు మల్కా కొమరయ్య వైపు

**- తపస్ జిల్లా అధ్యక్షులు**

**సూర్య కామారెడ్డి టౌన్**



ఫోటో చీకట్లో తొలగించే వేకువ కిరణం మల్కా కొమురయ్య ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా మల్కా కొమురయ్యను గెలిపించేందుకు కృషి చేస్తామని తపస్ జిల్లా అధ్యక్షులు పులగంరాఘవరెడ్డి అన్నారు. సోమవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా ఆయన మాట్లాడారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆయన ధనవంతు కృషి చేస్తాడని చీకట్లను తొలగించి వెలుతురును తీసుకొచ్చే విధంగా ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపుతాడని అందుకు ఉపాధి ఉపాధ్యాయులు అందరం కలిసికట్టుగా మల్కా కుమారయ్య గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని సందర్భంగా ఆయన అన్నారు ఆయనతోపాటు తపస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్మాజీపూర్ (దర్గా) ఉర్సు లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీ పూర్ గ్రామంలోని పురాతన కట్టడం అయిన గుమ్మాస్ (దర్గా) వద్ద ప్రతీ సంవత్సరం ఉర్సు కార్యక్రమాన్ని హిందు ముస్లీం సోదరులు అందరు కలిసి ఘనంగా జరుపుకుంటారు. ఈ ఉర్సు కార్యక్రమంలో మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొనీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఎల్లరెడ్డి మండల మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలి, అల్మాజీపూరు గ్రామ మాజీ సర్పంచ్ దత్తు తదితరులున్నారు.



# ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాటు

## - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మార్చి నెల 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అలాగే, పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 04 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. ఇంటర్ పరీక్షలకు 36222 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 57 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలకు 22915 మంది విద్యార్థులకు గాను 141 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి



చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ రవీందర్ కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో జెడ్పి సీఈఓ సాయాగౌడ్, డీఐఈఓ రవికుమార్, జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ విజయభాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

**సూర్య- బిక్కనూర్**



ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి తాటిపాముల విజయ్ గౌడ్ పట్టభద్రులకు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో పట్టభద్రుల ఇండ్ల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ లింబాద్రి, పట్టణ పట్టభద్రులు ఉన్నారు.

# 108 అంబులెన్సు సేవలపై ఐకేపీ మహిళలకు అవగాహన

**సూర్య రాజంపేట**



రాజంపేట రైతు వేదికలో సోమవారం జరిగిన జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కామారెడ్డి జిల్లా శిక్షణ కార్యక్రమంలో భాగంగా, రాజంపేట మండల కేంద్రానికి కొత్తగా వచ్చిన 108 అంబులెన్సు సేవలపై ఐకేపీ మహిళలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ సేవల వినియోగం, దాని ప్రాధాన్యత గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎప్పుడు, ఎలా 108 సేవలను ఉపయోగించాలో మహిళలకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బందిలోని ఈయంటి రాములు, పైలట్ ప్రశాంత్ పాల్గొన్నారు. వారిద్దరూ 108 సేవల నిర్వహణ, అత్యవసర సహాయం పొందే విధానంపై ప్రాత్యక్ష అవగాహన కల్పించారు.

# జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలి

## - జర్నలిస్టులపై దాడులు అరికట్టేలా ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

## - టి డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

**సూర్య మోపాల్**

రాష్ట్రంలో జర్నలిస్ట్ లు పరిస్థితి దారుణంగా మారాయని అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని చాలీచాలని వేతనాలతో బ్రతుకులు ఈడుస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆవేదన వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ చాంబర్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏళ్ల తరబడి నిర్లక్ష్యం



చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వమే రివ్యూ పిటిషన్ వేసి వాదన చేసి జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ప్రభుత్వం భరించాలని కోరారు. కొత్త అక్రిడేషన్ కార్డులు అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, రెండుసార్లు వాయిదా వేసింది అని వెంటనే జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరి జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులపై అరికట్టాలని ఇందు కోసం ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని కోరారు. అర్హత ఉన్న చిన్న మధ్య తరహా పత్రికలను ఎంపానెల్మెంట్లో చేర్చాలని కోరారు. వార్తల సేకరణకు కలెక్టరేట్కు వచ్చే జర్నలిస్టుల కోసం కలెక్టరేట్లో ఒక ప్రత్యేక గది కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అడవల అనిత, జర్నలిస్ట్ నాయకులు మీస మధు, కోరి రాకేష్, రాజేందర్, దూడ కృష్ణ, అమంద్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాల వితరణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆరేపల్లి తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరేపల్లి తాండ గ్రామానికి చెందిన సబవత్ రాజు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి ఎల్లవేళలా తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, శ్రీకాంత్, వినోద్ రమేష్, సంతోష్, దులియా నాయక్,పిర్యా నాయక్, రాజు, గణేష్, సంతోష్, ప్రవీణ్, రామ్ సింగ్, భాస్కర్, చందర్, ప్రకాష్, అంగన్వాడి టీచర్ శోభా, లక్ష్మి, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా వద్ద లోకల్ వాహనాలకు టోల్ మినహాయింపు ఇవ్వాలి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద మండలం లోని 18 గ్రామాల వాహనదారులకు గతంలో మాదిరిగా టోల్ నుండి మినహాయింపు ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టోల్ ప్లాజా వద్ద టోల్ ప్లాజా కాంట్రాక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా వచ్చిన టోల్ ప్లాజా కాంట్రాక్టర్ లోకల్ వాహనదారుల వద్ద మినహాయింపు ఇవ్వకుండా రుసుం వసూలు చేస్తున్నాడని, వెంటనే పద్ధతి మార్చుకోకపోతే



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతి టోల్ ప్లాజా వద్ద స్థానికుల వాహనాలకు మినహాయింపు ఉంటుందని, ఇప్పుడు కొత్తగా టోల్ ప్లాజాలో లోకల్ వాహనదారులకు మినహాయింపు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు భీమ్ రెడ్డి, రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్య క్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, రామేశ్వర్ పల్లి మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి వంట సామాగ్రి అందజేసిన జీవధాన్ హాస్పిటల్ వైద్య బృందం

**సూర్య,నాగిరెడ్డి పేట్**



మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన పుల్ల మానెమ్మ అనే బాధిత మహిళ కుటుంబానికి సోమవారం ఎల్లారెడ్డి జీవదాన్ హాస్పిటల్ వైద్యులు వంట సామాగ్రి తో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత రెండు రోజుల క్రితం పుల్ల మానెమ్మకు చెందిన నివాసపు పూరి గుడిసె ప్రమాదవశత్తు దగ్ధమై 8 లక్షల ఆస్తి నష్టం జరగడంతో విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి జీవదాన్ హాస్పిటల్ వైద్య బృందం సభ్యులు పుల్ల మానెమ్మ కుటుంబానికి బియ్యం, బట్టలు, వంట సామాగ్రి తో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి జీవదాన్ హాస్పిటల్ వైద్యుల బృందం,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, నాయకులు హనుమాన్లు, మన్నె వెంకట్, బలరాం తదితరులు పాల్గొన్నారు.